ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాబోయే 20 ఏళ్లలో పరిశ్రమలు తీసుకునే ప్రతి దీర్ఘకాలిక పెట్టుబడి నిర్ణయానికి ఇండియా ఫస్ట్ ను ప్రాతిపదికగా చేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు.

2. సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలు, స్వచ్ఛ ఇంధనం, రక్షణ వంటి కీలక రంగాలలో భారత్-జపాన్ మధ్య మరింత సహకారం అవసరమని విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ పిలుపునిచ్చారు.

3. 2029 నాటికి 20 బిలియన్ యూరోల ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని చేరుకునే దిశగా భారత్, ఇటలీ దేశాలు కృషి చేస్తున్నాయని వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

4. పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తీవ్ర తుపాను రేపు మధ్యాహ్నం నర్సాపురం, పూరీ మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

PM- FICCI (EARLY)

రాబోయే 20 ఏళ్లలో తాము తీసుకునే ప్రతి దీర్ఘకాలిక పెట్టుబడి నిర్ణయానికి ఇండియా ఫస్ట్ ను ప్రాతిపదికగా చేసుకోవాలని పరిశ్రమలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. దీనివల్ల ఆత్మనిర్భర భారత్ సాధ్యమవుతుందని, వారి వ్యాపారాల వృద్ధికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన పరిశ్రమల సమాఖ్య ఫిక్కీ శతాబ్ది సదస్సులో మోదీ ప్రసంగించారు. ఫిక్కీ తన 100 ఏళ్ల ప్రస్థానంలో దేశ పరిశ్రమలు ఎంతో పురోగతి సాధించడాన్ని చూసిందని, రాబోయే 20 ఏళ్లలో భారత పరిశ్రమలు ఏం సాధించగలవో నిర్ణయించుకోవాల్సిన సమయం ఇదేనని అన్నారు. గత 12 ఏళ్లలో యువత, రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు కష్టంతో ఇది సాధ్యమైందని తెలిపారు.

PM-12-YEARS

ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఉందని, సుమారు 7 శాతం వృద్ధి రేటు నమోదు చేసే అంచనాలు ఉన్నాయని మోదీ చెప్పారు. గత నెలలో భారత్ వస్తువుల ఎగుమతులు దాదాపు 50 బిలియన్ డాలర్లకు చేరాయని, ఇది చరిత్రలోనే అత్యధిక నెలవారీ వస్తు ఎగుమతి అని తెలిపారు. భారత్ మెరుగైన పనితీరు కారణంగానే మూడీస్ రేటింగ్స్, ఎస్&పీ గ్లోబల్ రేటింగ్స్, ఫిచ్ రేటింగ్స్, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి సంస్థలు వృద్ధి అంచనాలను పెంచుతున్నాయని పేర్కొన్నారు. కేవలం 12-13 ఏళ్లలోనే 50 కోట్ల మంది భారతీయులు పేదరికంపై విజయం సాధించారని తాజా ప్రపంచ బ్యాంకు నివేదిక చెబుతోందని మోదీ అన్నారు.

PM-ON-POVERTY

NSD

PM-SOCIAL JUSTICE SUMMIT

న్యూఢిల్లీలో ఈ సాయంత్రం జరగనున్న సామాజిక న్యాయం, సాధికారత విభాగ సదస్సు ముగింపు సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారు. సహకార సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి, జాతీయ ప్రాధాన్యతలపై సమష్టి బాధ్యతను పెంపొందించడానికి, కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయం ద్వారా ఫలితాలను వేగవంతం చేయడానికి ప్రధానమంత్రి

రూపొందించిన సదస్సులో ఇది మూడోది. 'నషా ముక్త్ భారత్' 'వన్ నేషన్ వన్ స్కాలర్‌షిప్ పోర్టల్; 'వైకల్య భారతం తగ్గింపు, ప్రారంభ దశలో జోక్యం'; 'వికసిత్ భారత్ కోసం సుగమ్య భారత్' అనే నాలుగు ప్రధాన అంశాలపై చర్చిస్తారు.

NSD

PM-LAKSHMIBAI

ఈరోజు స్వాతంత్ర్య సమరయోధురాలు రాణి లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమెకు నివాళులర్పించారు. సవాలుతో కూడిన పరిస్థితుల్లోనూ రాణి లక్ష్మీబాయి తన కర్తవ్యం, ఆత్మగౌరవం విషయంలో ఎన్నడూ రాజీ పడలేదని మోదీ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. విదేశీ పాలనకు వ్యతిరేక పోరాటంలో ఆమె చూపిన ధైర్యం, అసాధారణ శౌర్యం గాథ దేశంలోని ప్రతి తరానికి నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని మోదీ అన్నారు.

PM-INDIRA GANDHI

మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆమెకు నివాళులర్పించారు.

NSD

GOYAL-ROME

2029 నాటికి 20 బిలియన్ యూరోల ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఇరు దేశాలు కృషి చేస్తున్నాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. భారతీయ ఆవిష్కరణలు, ఇటలీ పారిశ్రామిక నైపుణ్యం మధ్య పరస్పర సహకారం ఉందని చెప్పారు. సెమీకండక్టర్లు, కృత్రిమ మేధ, ఆటోమొబైల్స్ వంటి రంగాలలో సహకారానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇటలీ ఉప ప్రధానమంత్రి ఆంటోనియో తజానీతో కలిసి రోమ్‌లో జరిగిన నాల్గవ భారత్-ఇటలీ బిజినెస్ అండ్ ఇన్వెస్టేషన్ ఫోరం ప్లీనరీ సెషన్‌లో ప్రసంగించిన గోయల్... సంప్రదాయ వాణిజ్యాన్ని దాటి ఆర్థిక, సాంకేతిక సహకారానికి కొత్త మార్గాలను అన్వేషించాలని

ఇరు దేశాల వ్యాపార సంస్థలకు పిలుపునిచ్చారు. కేవలం 12 ఏళ్లలోనే 50 కోట్ల మందిని తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకురావడం వంటి భారత్ అభివృద్ధి విజయాలను కూడా మంత్రి ప్రస్తావించారు.

ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ... వ్యాపారాలు, స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు విస్తరిస్తున్న అవకాశాలతో పెరుగుతున్న ఆర్థిక భాగస్వామ్యం భారత్-ఇటలీ బంధాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

JAISHANKAR-RAJNATH- JAPAN

విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు టోక్యోలో జపాన్ విదేశీ వ్యవహారాల మంత్రి తోషిమిత్సు మోటెగి, రక్షణ మంత్రి షింజిరో కోయిజుమిలతో కలిసి నాల్గవ భారత్-జపాన్ విదేశీ, రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. నిన్న 'రైసినా టోక్యో 2026' ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ జైశంకర్ ప్రసంగిస్తూ... సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలు, స్వచ్ఛ ఇంధనం, రక్షణ వంటి కీలక రంగాలలో భారత్-జపాన్ మధ్య మరింత సహకారం అవసరమని పిలుపునిచ్చారు. వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో విశ్వసనీయ భాగస్వామ్యాలు, సరఫరా, జాతీయ సామర్థ్యాల ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించారు.

NSD

IAF - SAHAYATA SETU

మానవతా సహాయం, విపత్తు సహాయ చర్యలు దేశంలోనే కాకుండా పొరుగు ప్రాంతాలలోనూ మానవ భద్రత పట్ల భారత్ నిబద్ధతకు నిదర్శనమని రక్షణ దళాల ప్రధాన అధికారి జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి అన్నారు. మంగళవారం ప్రారంభమైన వార్షిక ఉమ్మడి మానవతా సహాయం, విపత్తు సహాయ విన్యాసాలు 2026 — 'ఎక్సర్‌సైజ్ సహాయత సేతు' ముగింపు రోజున జామ్‌నగర్ వైమానిక దళ కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. విపత్తులకు గురయ్యే నేటి ప్రపంచంలో సమర్థవంతమైన ప్రతిస్పందన ఏ ఒక్క సంస్థ బాధ్యత మాత్రమే కాదని, ప్రభుత్వం,

రక్షణ దళాలు, NDRF, ఇతర సంస్థలు, పౌరులతో కూడిన సమన్వయంతో సమగ్ర జాతీయ విధానం అవసరమని పేర్కొన్నారు. 2016లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పది సూత్రాల అజెండా ద్వారా విపత్తు ముప్పు తగ్గించాలని, సన్నద్ధత సమష్టిగా ఉండాలి, ప్రతిస్పందన సమన్వయంతో ఉండాలి, ప్రాణాలను కాపాడటంలో వెనుకాడకూడదనేదే దీని ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.

NSD

TRUMP-XI-PUTIN BILATERALS

చైనాలోని షెన్‌జెన్‌లో జరుగుతున్న 33వ ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకారం శిఖరాగ్ర సదస్సులో... అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో విడివిడిగా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. పుతిన్‌తో చర్చల అనంతరం ట్రంప్ జి జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. వాణిజ్యం, సాంకేతికత, వ్యూహాత్మక విభేదాలు ఉన్నప్పటికీ, జి జిన్‌పింగ్ నాయకత్వం, ఆతిథ్యాన్ని ప్రశంసిస్తూ ఇరు దేశాలతో సంబంధాలు మెరుగుపడతాయని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు పుతిన్‌తో జరిపిన చర్చలు అమెరికా-రష్యా సంబంధాలలో పురోగతికి మార్గం సుగమం చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. త్రైపాక్షిక సమావేశంలో ఇరాన్ ఉద్రిక్తతలు, ప్రపంచ వాణిజ్యం, అంతర్జాతీయ భద్రతా సవాళ్లతో పాటు అణ్వాయుధ నియంత్రణ కూడా కీలక అజెండాగా ఉండే అవకాశం ఉందని అమెరికా అధికారులు తెలిపారు.

NSD

FILM FESTIVAL

57వ భారత జాతీయ ఫిలిం ఫెస్టివల్ రేపు గోవాలో ప్రారంభమవుతుంది. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. 'సరిహద్దులు లేని కథలు' అనే ఇతివృత్తంతో వివిధ సంస్కృతులను అనుసంధానం చేసే శక్తి సినిమాకు ఉందని నిరూపిస్తూ 86 దేశాల నుంచి 150 కి పైగా జాతీయ చిత్రాలను ఇక్కడ ప్రదర్శిస్తారు.

NSD

IMD-WEATHER

పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తీవ్ర తుపాను రేపు మధ్యాహ్నం నర్సాపురం, పూరీ మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90-100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, నైరుతి, పశ్చిమ-మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోకి రేపటి వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ సూచించింది. కోస్తాంధ్రప్రదేశ్, ఒడిశాలలో రేపటి వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ సంస్థ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పశ్చిమ బెంగాల్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. అలాగే, రేపటి వరకు అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు, రాబోయే నాలుగు రోజుల పాటు ఢిల్లీ, హర్యానా, పంజాబ్ , చండీగఢ్‌లలో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

NSD

WOMEN CHAMPIONS TROPHY

మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్ లో భాగంగా ఈరోజు భోపాల్ లో జరిగే మ్యాచ్ లో భారత్, మలేషియాతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడు గంటలకు ప్రారంభమవుతుంది. ఈనెల 28 వరకు జరిగే ఈ టోర్నమెంట్ లో భారత్ తో సహా చైనా, జపాన్, దక్షిణ కొరియా, మలేషియా, థాయిలాండ్ దేశాలు పాల్గొంటాయి.

NSD

CRICKET- INDIA - NZ TEST

భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా ఈరోజు వెల్లింగ్టన్ లో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ మొదటి రోజు ముగిసింది. ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 5 వికెట్లు కోల్పోయి 243 పరుగులు చేసింది.

NSD

ANAND DP-I 19.11.2026

PM-FICCI (EARLY)

Prime Minister Narendra Modi has asked industries to make 'India

First' the foundation for every long-term investment decision they take over the next 20 years. He said, this will lead to a self-reliant nation and also open up new opportunities for the growth of their business. Mr Modi was adressing the centenary convention of Industry body FICCI in New Delhi today. He said, over the course of its 100 years, FICCI has witnessed the nation's industry achieve a great deal. The Prime Minister said, now it is the time to determine what Indian industry can achieve over the next 20 years. He said, over the past 100 years, India's economy has witnessed many phases. Mr Modi said, people saw the License Quota Raj, the failed experiment of nationalisation and a time in the 21st century when India's economy was counted among the Fragile Five. The Prime Minister said, however, in the last 12 years, the youth, farmers, workers, and industry leaders have worked hard to transform this situation.

He said, today, India is the world's fastest-growing major economy, projected to grow at around seven per cent. Mr Modi said, last month, India's goods exports reached nearly 50 billion dollars, its highest-ever monthly goods export. The Prime Minister said, it is due to India's strong performance that agencies like Moody's Ratings, S&P Global Ratings, Fitch Ratings, the World Bank, and the Asian Development Bank (ADB) are revising the growth forecasts upward.

Mr Modi said, the latest World Bank report states that in just 12-13 years, 50 crore Indians have defeated poverty. He said, in the 1970s, when the 'Garibi Hatao' slogan was given, India's population was around 50 crore and poverty could have been eradicated then too. The Prime Minister said, but FICCI is a witness that there was a flaw in policies and unfortunately, a lack of the right intention. He said, when Government worked with the right policies and the right intention, 50 crore poor people came out of poverty in just 12-13 years. Mr Modi said, this shows that the pace and the path on which India is moving today are right, accurate, and hold the guarantee of the nation's success.

Congratulating FICCI on completing 100 years since its inception, Mr Modi said, for an organization to remain consistently vigilant and active for a hundred years, evolving with the changing times and continuing to play its part in the nation's economic journey is a remarkable achievement.

<><>ANUPAM/1145 HRS

TRIPTI MP-I 19.11.2026

PM-SOCIAL JUSTICE SUMMIT

Prime Minister Narendra Modi will participate in the valedictory

session of the Departmental Summit on Social Justice and Empowerment New Delhi this evening. He will also address the gathering on the occasion. It is the third in the series of Departmental Summits envisioned by the Prime Minister to strengthen cooperative federalism, foster collective ownership of national priorities and accelerate outcomes through closer Centre-State collaboration. The Summit will deliberate on four key thematic areas, Reimagining Prevention and Drug demand Reduction Strategy for a Nasha Mukt Bharat, One Nation One Scholarship portal- Accessible Scholarships, Empowered Students, Early Intervention and Reduction of Disability Burden and Sugamya Bharat for Viksit Bharat. The two-day Departmental Summit which began yesterday has brought together political leadership and officials from States dealing with the sectors of Social Justice and Empowerment and Empowerment of Persons with Disabilities.

The Departmental Summit provides a platform for the Union and State Governments to exchange experiences, share best practices and deliberate on key sectoral priorities, with a focus on addressing implementation challenges and improving governance and service delivery.

<><>CB/ ANUPAM/0459

TRIPTI MP-II 19.11.2026

JAISHANKAR-RAJNATH- JAPAN

External Affairs Minister Dr. S. Jaishankar and Defence Minister Rajnath Singh will co chair the fourth India-Japan Foreign and Defence Ministers' Dialogue, also known as the 2+2 Dialogue with their Japanese counterparts, Foreign Minister Toshimitsu Motegi and Defence Minister Shinjiro Koizum in Tokyo today.

Earlier yesterday, addressing the inaugural Raisina Tokyo 2026 event, Dr. Jaishankar called for deeper India-Japan cooperation in key sectors, including semiconductors, critical minerals, clean energy, advanced manufacturing and defence. He stressed the importance of trusted partnerships, supply chain diversification and stronger national capacities amid a rapidly changing global landscape. He said stronger bilateral ties would contribute to peace and stability in the Indo-Pacific and strengthen the foundations of a multipolar Asia and world.

Dr Jaishankar also addressed the 9th India-Japan Indo-Pacific Forum being held in New Delhi through video message yesterday. He described India and Japan as indispensable partners in shaping a free, open and

rules-based Indo-Pacific. He said their Special Strategic and Global Partnership, anchored in trust, goodwill and a common strategic outlook, contributes to peace, stability and economic prosperity for both countries and the wider world.

<<>> CB/ E-IN-C DESK/ 0640

TRIPTI MP-I 19.11.2026
PM-LAKSHMIBAI

Prime Minister Narendra Modi has paid tributes to Rani Lakshmibai on her birth anniversary today. In a social media post, the Prime Minister said that Rani Lakshmibai never compromised on her duty or self-respect, even in the most challenging circumstances. Mr Modi said that the story of her indomitable courage and extraordinary valor in the fight against foreign rule will continue to inspire every generation of this country to sacrifice everything for the motherland.

<><>RISHU/0756

TRIPTI MP-I 19.11.2026
PM-INDIRA GANDHI

Prime Minister Narendra Modi has offered tributes to former Prime Minister Indira Gandhi on her birth anniversary today.

<><>RISHU/0822

ANAND:: KAMINI DP-I 19.11.2026
IAF - SAHAYATA SETU

Chief of Defence Staff General N S Raja Subramani has said that Humanitarian Assistance and Disaster Relief (HADR) is an expression of India's commitment to human security, both within the country and across its wider neighbourhood. General Subramani was addressing the media at the Jamnagar Air Force Station on the third and concluding day of the Annual Joint Humanitarian Assistance and Disaster Relief Exercise 2026 - Exercise Sahayata Setu which commenced on Tuesday. The Chief of Defence Staff observed that in today's disaster-prone world, an effective response cannot be the responsibility of any one agency alone as it requires a coordinated, whole-of-nation approach involving the government, defence forces, NDRF, other agencies and citizens. He said, in

2016 Prime Minister, Narendra Modi had emphasised disaster risk reduction through his Ten-Point Agenda. And the underlying principle is that preparedness must be collective, response must be coordinated, and no effort should be spared in saving precious lives.

(Byte - General NS raja Subramani)

General N S Raja Subramani emphasized that Exercise Sahayata Setu 2026 is an important step towards translating this vision into reality. It brings together the three services, the Indian Coast Guard, NDMA, NDRF, state and civil administrations, along with friendly foreign countries, to strengthen a common approach to disaster response. He said, India's approach to Humanitarian Assistance and Disaster respinse is guided by Neighbourhood First Policy and the vision of MAHASAGAR(Mutual and Holistic Advancement for Security and Growth Across Regions). He highlighted that India is a dependable first responder in the Indian Ocean Region as well as across the wider Indo-Pacific. He said, India's experience in Operation Dost in Türkiye and Operation Brahma in Myanmar demonstrates its ability to mobilise and deliver assistance across borders in a timely and coordinated manner.

Anand/Jamnagar/MAIL/1110 HRS

ANAND DP-II 19.11.2026

GOYAL-ROME

Commerce and Industry Minister Piyush Goyal has highlighted the strong complementarities between Indian innovation and Italian enterprise, stressing the vast potential for collaboration in sectors such as semiconductors, artificial intelligence (AI) and automobiles. Addressing the plenary session of the Fourth India-Italy Business and Innovation Forum in Rome, alongside Italy’s Deputy Prime Minister and Foreign Minister Antonio Tajani, Goyal urged businesses from both countries to look beyond traditional trade and explore new avenues of economic and technological cooperation. He also highlighted India’s development achievements, noting that 496 million people had been lifted out of extreme poverty in just 12 years.

Interacting with startups at the India-Italy Innovation Forum, he said he had heard from entrepreneurs on both sides about how they developed their ideas and built businesses around them. He encouraged Indian and Italian startups to explore partnerships in each other’s markets to expand their reach and accelerate growth. Emphasising the importance of such platforms for young entrepreneurs, Goyal said opportunities like these

could open doors to major business breakthroughs.

Reaffirming the commitment to strengthen bilateral economic ties, Goyal said that with expanding opportunities for businesses, startups and micro, small and medium enterprises (MSMEs), both countries are working towards achieving their bilateral trade target of 20 billion euros by 2029. He expressed confidence that the growing economic engagement would take the India-Italy partnership to the next level.

<><><><>**NEELAM/NET/1050 HRS**

ANAND DP-II 19.11.2026

DAY CRICKET- INDIA - NZ TEST

In Men's Cricket, An unbeaten 173-run stand between Henry Nicholls and Glenn Phillips took host New Zealand to 243 at the loss of 5 wickets at stumps on Day 1 of the first Test against India at the Basin Reserve in Wellington today. Nicholls, who slammed his 12th Test century, finished unbeaten on 113, while Phillips will resume his innings on 94 on Day 2. For India, Jasprit Bumrah scalped 3 wickets, while Anshul Kamboj and Akash Deep took one wicket each.

Earlier, India won the toss and opted to bowl.

SANYUKTA/NET/1159

ANAND DP-II 19.11.2026

TRUMP-XI-PUTIN BILATERALS

US President Donald Trump held separate bilateral meetings with Chinese President Xi Jinping and Russian President Vladimir Putin on the sidelines of the 33rd Asia-Pacific Economic Cooperation (APEC) Economic Leaders' Summit in Shenzhen, China, ahead of a proposed historic trilateral meeting involving the three leaders. Trump met Xi after holding talks with Putin earlier in the day, expressing optimism about improving ties with both countries and exploring new avenues for cooperation. During his meeting with Xi, he praised the Chinese leader's leadership and hospitality, describing Washington's relationship with Beijing in positive terms despite ongoing differences over trade, technology and strategic issues. Earlier, while welcoming Putin, Trump expressed confidence that their discussions could pave the way for progress in US-Russia relations and hinted at a

possible follow-up meeting.

Addressing the APEC Economic Leaders' Meeting, Trump also expressed anticipation about the trilateral engagement, saying he looked forward to discussing opportunities for all three countries with Xi and Putin. According to US officials, Nuclear arms control is expected to be a key agenda item, alongside Iran-related tensions, global trade and broader international security challenges. Ahead of Trump's arrival, Xi and Putin also held bilateral talks on Wednesday, reaffirming their strategic partnership and commitment to a multipolar world order.

<><><> **NEELAM/NET/1134 HRS**

TRIPTI MP-I 19.11.2026

IMD-WEATHER

The India Meteorological Department (IMD) has said that Severe Cyclonic Storm Akvan over the westcentral Bay of Bengal moved northwards and lay centered over the same region. It is likely to move north-northwestward and cross North Andhra Pradesh and Yanam and South Odisha coasts between Narsapur (Andhra Pradesh) and Puri (Odisha) tomorrow noon as a severe cyclonic storm. It will have the maximum sustained wind speed of 90-100 kilometres per hour gusting to 110 kilometres per hour. The Met Department has advised fishermen not to venture into Southwest, Westcentral and Northwest Bay of Bengal till tomorrow. The Weather Agency has issued a red colour warning for very heavy to extremely heavy rainfall over Coastal Andhra Pradesh and Odisha till tomorrow. According to IMD, places over Gangetic West Bengal, Nagaland, Manipur, Mizoram and Tripura will experience heavy rainfall during the same period. The Met Department has also forecast thunderstorms with lightning and gusty winds over Andaman and Nicobar Islands till Friday. Further, dense fog conditions are likely to prevail over Delhi, Haryana, Punjab and Chandigarh during the next four days.

<><>RISHU/0755